## పెండింగ్ కేసులు సత్వరమే పరిష్కరించండి : ఎస్పి




**వికారాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :** ఎక్కువ కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ స్నేహామెహ్రా అన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్‌హెచ్‌ఓలు, ఇతర పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పెండింగ్ కేసుల విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం చేయకుండా డీఎస్పి, ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులు పర్యవేక్షణ చేస్తూ దర్యాప్తు ను వేగవంతం చేయాలని ఆదేశించారు. కోర్టుల్లో కేసుల ప్రాసిక్యూషన్ బలంగా ఉండేలా సాక్ష్యాధారాల సేకరణలో లోపాలు ఉండకుండా చూడాలని, ఛార్జ్‌షీట్ల ు గడువులోగా దాఖలు చేయాలని సూచించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలకు దారితీసే బ్లాక్ స్పాట్ల ు గుర్తించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియమాల అమలులో ఎలాంటి రాజీ లేకుండా నిరంతర వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, మిగతా 2లో




రంగారెడ్డి । వికారాబాద్ । మేడ్చల్

వార్త


## యూరియా కొరత లేదు

**అందుబాటులో 788.22 మెట్రిక్ టన్నుల స్టాక్ - రైతులకు ఇబ్బది రానీయవద్దు - అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 5, ప్రభాతవార్త :** రైతులకు యూరియా ఎరువులు అందుబాటులో ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత వ్యవసాయ అధికారులకు మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సూచించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా అదనపు కలెక్టర్ తన ఛాంబర్‌లో నోడల్ అధికారి ఆశాకుమారితో పాటు సంబంధిత అధికారులతో జిల్లాలో యూరియా కదలికలపై అదనపు కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో యూరియా నిల్వలు, రోజు వారి పంపిణీ, యూరియా ఇంకా ఎంత అవసరం వంటి అంశాలపై జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల అవసరం మేరకు యూరియా అందించాలని, కొరత ఏర్పడకుండ ముందుగానే మిగతా 2లో

# తాండూరు పైనే అందరి గురి




త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో తాండూరు మున్సిపాల్టీపైనే అందరి దృష్టి కేంద్రీకృతమైంది. సిఎం రేవంత్‌రెక్డి సొంత జిల్లా కావడంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ పూర్తిస్థాయిలో పట్టుకోసం పావులు కదుపుతుండగా.. బిఆర్ఎస్ కూడా అదే రీతితో పట్టు సడల కూడదని భావిస్తోంది. ఈ రెండు పార్టీల నుంచి ఛైర్మన్ పదవి కోసం పోటీ చేయాలనుకునే ఆశావహుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. రిజర్వేషన్ల ప్రక్రియ తేలితేనే గానీ..మున్సిపాల్టీ రాజీయ ముఖచిత్రం స్పష్టత రాదు.

- ఛైర్మన్ గిరీపై నేతల నజర్
- ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్
- రిజర్వేషన్లతో ముడిపడిన నేతల భవితవ్యం

**జనరల్‌కు కేటాయిస్తే పి.లక్ష్మారెడ్డి, మహిపాల్‌రెడ్డిలకు ఛాన్స్?**

**బిసిల నుంచి ఆశావహుల్లో రవిగౌడ్, బాల్‌రెడ్డి దంపతులు, వేణుగోపాల్**

**బిఆర్ఎస్‌లోనూ అత్యధికంగా పోటీ..**

**ప్రచారంలో పటేల్ నర్సింహులు, నాగలక్ష్మి పేర్లు**

**పటేల్‌కు కాంగ్రెస్ నుంచి కూడా సానుకూలత?**

**రెండు పార్టీల నుంచీ ఛైర్మన్ అభ్యర్థి ఆయనేనని ప్రచారం**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** మున్సిపల్ ఎన్నికల హీట్ పెరిగింది. ఛైర్మన్ గిరీపై నేతలు కన్నేశారు. అధికార, ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు గట్టి పట్టుతో ఉన్నారు. రిజర్వేషన్లపైనే నేతల భవిష్యత్ ఆధారపడి ఉంది. ఛైర్మన్ సీటు జనరల్, బిసి మహిళకు కేటాయిస్తారా అనే అంశంపై చర్చోపచర్చలు జరుగుతున్నాయి. వార్డులకూ రిజర్వేషన్లు ఏ విధంగా ఉంటాయో అని ఆశావహులు ఎదురు చూస్తున్నారు. జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలు ఉన్నాయి. అందులో అధిక ఓటర్లు గల తాండూరుపై నేతలు గురి పెట్టారు. తాండూరు పట్టణంలో 36 వార్డులు ఉన్నాయి. ప్రస్తుతం విడుదల చేసిన జాబితా ప్రకారం 77,110 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 39,558 మంది మహిళలు, 37,547 మంది పురుషులు, ఐదుగురు ఇతరుల ఓటర్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు. పరుషుల కంటే 2 వేల మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. తమకే ఛైర్మన్ గిరి వరిస్తుందని, అధికార కాంగ్రెస్, విపక్ష బిఆర్ఎస్, బిజెపి నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే, స్థానిక ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మున్సిపల్ ఎన్నికలను సవాలుగా తీసుకుని కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని గట్టి పట్టుతో ఉన్నారు.

**కాంగ్రెస్‌కి కలిసొచ్చిన అవకాశాలు**

మున్సిపాలిటీ ఆవిర్భావం నుంచి అనేక దఫాలు కాంగ్రెస్ పార్టీకి చెందినవారే ఛైర్మన్ సీటు దక్కించుకున్నారు. రెండుసార్లు బిజెపి, రెండుసార్లు బిఆర్ఎస్ జెండా ఎగురవేసింది. 1994లో బిజెపి అభ్యర్థి నాగారం నర్సింహులు విజయఢంకా మోగించి గద్దెనెక్కారు. అయితే, 2000లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఏ.విశ్వనాథ్‌గౌడ్ ఛైర్మన్‌గా విజయం సాధించారు. అప్పటి వరకు డైరెక్ట్ ఎన్నికలు జరిగాయి. 2005 నుంచి పరోక్ష పద్ధతిన ఎన్నికలు జరిగాయి. అదే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పి.లక్ష్మారెడ్డి ఛైర్మన్‌గా ఎన్నికైనారు. 2010 నుంచి 2014 వరకు మున్సిపల్ ఎన్నికలు నిర్వహించలేదు. అప్పటి వరకు ప్రత్యేకాధికారి పాలనలో కొనసాగింది.

**రెండు సార్లు బిఆర్ఎస్‌కు ఛాన్స్**

అనంతరం జరిగిన రెండు దఫాల ఎన్నికల్లో తాండూరు మున్సిపాలిటీని జనరల్ మహిళకు కేటాయించారు. ఈ రెండు దఫాలు బిఆర్ఎస్‌కే పీఠం దక్కింది. అయితే, 2017లో అనూహ్య రాజకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. బిఆర్ఎస్ ఛైర్‌పర్సన్ కోట్రికె విజయలక్ష్మిని ముందుగా చేసుకున్న ఒప్పందం మేరకు రెండున్నరేళ్ల తర్వాత పదవి నుంచి దించేశారు.

**ఎంఐఎం మద్దతుతో నీరుగారిన మంత్రి ఒప్పందం!**

అప్పట్లో రవాణాశాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి ఎంఐఎంతో చేసిన ఒప్పందం మేరకు రెండో సగం ఛైర్‌పర్సన్ పదవి వారికి అప్పగించేందుకు నిర్ణయించారు. కానీ అనూహ్యంగా మెజార్టీ లేకున్నా కాంగ్రెస్ అభ్యర్థి సునీతాసంపత్ పీఠాన్ని దక్కించుకున్నారు. ఎంఐఎం పార్టీకి చెందిన పలువురు కౌన్సిలర్లు ఆమెకు మద్దతుగా నిలవడంతో మంత్రి ఒప్పందం నీరుగారిపోయింది.

**స్వప్న పరిమళ్ గుప్తాకూ కలిసొచ్చిన అదృష్టం**

2020లో జరిగిన ఎన్నికల్లో మరోసారి బిఆర్ఎస్ అభ్యర్థి స్వప్న పరిమళ్ గుప్తా ఛైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. ఆమెకూ రెండున్నరేళ్లు మాత్రమే పదవి ఇస్తామని ముందుగా ఒప్పందం చేసుకున్నా ఐదేళ్ల పాటు పరిపాలించారు. అదే పార్టీకి చెందిన అప్పటి ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి వర్గీయులైన పటేల్ దీపా నర్సింహులుకు ఛైర్‌పర్సన్ పదవి దక్కలేకపోయింది. వైస్ ఛైర్‌పర్సన్‌గా ఆమె కొనసాగారు.

**ఈసారి ఆశావహులు ఇలా..**

ప్రస్తుతం తాండూరు మున్సిపాలిటీ జనరల్‌కు కేటాయిస్తే కాంగ్రెస్ తరపున డిసిసిబి మాజీఛైర్మన్ పి.లక్ష్మారెడ్డి తనయుడు పి.మహిపాల్‌రెడ్డి పేరు తెరపైకి వచ్చింది. 2005లో మహిపాల్‌రెడ్డి తండ్రి మున్సిపల్ ఛైర్మన్‌గా ఎన్నికైన విషయం తెలిసిందే. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి కూడా మహిపాల్ పట్ల సానుకూలంగా ఉన్నట్లు పార్టీవర్గాల సమాచారం. ఇటీవల పెద్దేముల్ మండలంలో పలు గ్రామపంచాయతీలను ఏకగ్రీవం చేయించారు. ఒకవేళ బిసిలకు రిజర్వు చేస్తే డిసిసిబి మాజీ వైస్ ఛైర్మన్ రవిగౌడ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బాల్‌రెడ్డి (మున్నూరు కాపు), ఆయన సతీమణి నీరజా, బంటు వేణుగోపాల్ ఆశిస్తున్నట్లు పార్టీవర్గాలు చెబుతున్నాయి.

**ఎస్‌సి, ఎస్‌టిల నుంచి నిరాసక్తత**

ఎస్‌సి, ఎస్‌టిలలో అభ్యర్థులు ఎవరూ ముందుకు రాలేదని తెలిసింది. బిసిలలో అధిక జనాభా గల ముదిరాజ్, లింగాయత్ సామాజిక వర్గానికి చెందిన నేతలు ఛైర్మన్ పదవి ఆశిస్తున్నట్లు సమాచారం. మున్సిపల్ మాజీ వైస్‌ఛైర్మన్ అబ్దుల్ రావూఫ్ పేరు ప్రస్తావనలోకి వచ్చింది. ఒకవేళ ఆయన పేరు బహిర్గతం చేస్తే బిజెపి ఛాన్స్ తీసుకుంటుందని కాంగ్రెస్ సీనియర్లు అంటున్నారు.

**టిజెఎస్‌కు ఛాన్స్ ఇవ్వాలన్న కోణంలోనూ సమాలోచనలు**

మిత్రపక్షమైన టిజెఎస్‌కు కేటాయిస్తే ఎలావుంటుందనే కోణంలో కూడా సమాలోచనలు జరిపినట్లు సమాచారం. టిజెఎస్ సీనియర్ మాజీ కౌన్సిలర్ సాంబూరు సోమశేఖర్ పేరు తెరపైకి వచ్చింది. సిపిఐ తరపున ఒకసారి, టిజెఎస్ తరపున రెండోసారి గెలుపొందిన సోమశేఖర్ ఎన్నికల ఖర్చు భరించలేనని మిత్రులతో చెప్పినట్లు సమాచారం. బిఆర్ఎస్‌లోనూ ఛైర్మన్ అభ్యర్థుల సంఖ్య అధికంగానే ఉంది. ఇప్పటి వరకు సీనియర్ మాజీ కౌన్సిలర్ పటేల్ నర్సింహులు ఒక్కరి పేరే వినిపించింది. ఇటీవల మాజీ ఛైర్‌పర్సన్ కొట్రికె విజయలక్ష్మి కోడలు నాగలక్ష్మి కూడా ఆశిస్తున్నట్లు తెలిసింది. జనరల్, జనరల్ మహిళకు కేటాయిస్తే ఆమె పోటీ చేయవచ్చని భావిస్తున్నారు. బిజెపి, ఎంఐఎం పార్టీల నుంచి ఛైర్మన్ అభ్యర్థుల పేర్లు బహిర్గతం కాలేదు.

**రెండు పార్టీలపై కన్నేసిన ఒకేఒక్కడు !**

మరో విచిత్రమేమిటంటే రెండు ప్రధాన రాజకీయ పార్టీల్లో ఒక అభ్యర్థి పేరు వినిపించడం గమనార్హం. ఆయనే బిఆర్ఎస్ అభ్యర్థి పటేల్ నర్సింహులు. మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన నర్సింహులు సాయిపూర్ నుంచి వరసగా హ్యాట్రిక్ సాధించారు. ఒకసారి ఆయన విజయ ఢంకా మోగించగా.. రెండుసార్లు తన సతీమణిని గెలిపించుకున్నారు. ఛైర్మన్ పదవి ఆశించి విఫలమైన ఆయన ఈసారి ఎలాగైనా ఆ పీఠాన్ని దక్కించుకోవాలని ఉబలాటపడుతున్నారు. దాంతో రెండు పార్టీల నుంచీ ఛైర్మన్ అభ్యర్థి ఆయనేనని ప్రచారం జరుగుతోంది.

**బిఆర్ఎస్ నుంచే బరిలో ఉంటా : పటేల్ నర్సింహులు**

కానీ అలాంటిదేమీ లేదని, బిఆర్ఎస్ నుంచే బరిలో ఉంటానని ఆయన స్పష్టం చేశారు. సీనియర్ నేత డాక్టర్ సంపత్ సన్నిహితుడైనందున ఇలాంటి ఊహాగానాలు వచ్చాయని అనుకుంటున్నారు. 2020లో ఛైర్మన్ పదవి కోసం ప్రయత్నించినా, ఫిఫ్టీ-ఫిఫ్టీ ఒప్పందం చేసుకున్నా పదవి దక్కలేకపోయింది.

## వాళ్లు మోసం చేశారు మనమైనా న్యాయం చేద్దాం

**ఉద్యమకారులు, జర్నలిస్టులకు ప్లాట్లు ఇవ్వండి**

**అసెంబ్లీలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**షాద్‌నగర్, జనవరి 5, ప్రభాతవార్త :** ఉద్యమకారులు, జర్నలిస్టుల సహకారంతో అధికారంలోకి వచ్చి పదేళ్లపాటు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం వారిని తీవ్రంగా మోసం చేసింది.. కనీసం మనమైనా న్యాయం చేద్దాం.. ఉద్యమకారులకు, జర్నలిస్టులకు వెంటనే ప్లాట్లు ఇచ్చేలా చర్యలు తీసుకోండి.. అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పీకర్ ప్రసాద్ రావు ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం అసెంబ్లీ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ ఫరూక్ నగర్ మండలంలోని కంసాన్ పల్లిలో ఘణీకృత పశు ఉత్పత్తి కేంద్రం గత ప్రభుత్వ హయాంలో 50 ఎకరాలలో ప్రారంభించారని, కానీ అర్ధాంతరంగా వదిలేసారని ఆరోపించారు. దానిని వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని, దాని వల్ల రైతులకు ఎంతో ఉపయోగం ఉంటుందని వెల్లడించారు. అదేవిధంగా నియోజకవర్గంలో కొత్త మండలాలు, కొత్త పంచాయతీలు ఏర్పాటు చేసినప్పటికీ ఎక్కడ కూడా సొంత భవనాల నిర్మాణం లేక పరిస్థితి అస్తవ్యస్తంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే నూతన భవనాలు మంజూరు చేయాలని కోరారు. ఇక గ్రామీణ ప్రాంతాలలో రేషన్ కార్డులు చాలా మందికి ఇవ్వాల్సి ఉందని, అలాగే డీలర్ల కొరత కూడా ఉందని దృష్టికి తెచ్చారు. ఈ రెండు సమస్యలు తీర్చాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని ఆయన కోరారు. ఎమ్మెల్యే అసెంబ్లీలో మాట్లాడిన వాటిలో అతి ముఖ్యమైనది అటు ఉద్యమకారులకు, ఇటు జర్నలిస్టులకు ప్లాట్ల వ్యవహారం. తెలంగాణ వచ్చినప్పటి నుంచి ఉద్యమకారులు ప్లాట్‌ల కోసం ఎదురు చూస్తుంటే, జర్నలిస్టులు దాదాపు మూడు దశాబ్దాలుగా

## తాండూరు సమస్యలపై అసెంబ్లీలో గళం



- ఇరవై ఏళ్లుగా శివసాగర్ ప్రాజెక్టు పూర్తి కాలేదని ఎమ్మెల్యే మనోహర్ ధ్వజం
- తెలంగాణ రాకముందే నాటి కాంగ్రెస్ ప్రభుత్వం 80 శాతం పనులు చేయిందని వెల్లడి
- బిఆర్ఎస్ హయాంలో ఒక్క అడుగు కూడా కదలలేదని ఆవేదన
- గొల్లచెర్వును మినీ ట్యాంకుబండ్‌గా తీర్చిదిద్దాలని వినతి
- నాపరాయి పరిశ్రమపై ఆంక్షలు తొలగించాలని డిమాండ్

**తాండూరు, జనవరి 5, ప్రభాతవార్త :** మన నీళ్లు, మన నిధుల కోసం తెలంగాణ వచ్చిందని, తాండూరు ప్రాంతంలో ఇరవై ఏండ్లుగా ఓ ప్రాజెక్టు పూర్తి కాలేదని ఎమ్మెల్యే బి.మనోహర్‌రెడ్డి అన్నారు. సోమవారం అసెంబ్లీలో జీరో అవర్‌లో ఆయన మాట్లాడుతూ యాలాల మండల కేంద్రంలో శివసాగర్ ప్రాజెక్టు కోసం అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించిందని తెలిపారు. 80 శాతం పనులు పూర్తి చేసినా తెలంగాణ వచ్చిన తర్వాత ముందుకు సాగడం లేదన్నారు. కుడి, ఎడమ కాల్వలు పూర్తయితే ఉపయోగంలోకి వస్తుందన్నారు. శివసాగర్ పూర్తి చేయించాలని సంబంధిత శాఖ మంత్రిని కూడా కోరినట్లు గుర్తు చేశారు. వెంటనే నిధులు కేటాయించి ప్రాజెక్టును రైతులకు ఉపయోగపడేలా చేయాలన్నారు. దాంతో పాటు పట్టణంలోని గొల్లచెర్వును ఆధునీకరించాలని కోరారు. మినీ ట్యాంకుబండ్‌గా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. పట్టణంలో వున్న లక్ష మంది జనాభాకు ఉపయోగపడుతుందని తెలిపారు. నాపరాయి పరిశ్రమను ఆదుకోవాలని ఎమ్మెల్యే సభా ముఖంగా కోరారు. కెపాసిటర్లు లేవనే ఉద్దేశ్యంతో అధిక బిల్లులు వస్తున్నాయని తెలిపారు. దీనికోసం విధించిన ఆంక్షలను సడలించాలని కోరారు. పాలిషింగ్ యూనిట్లపై ఆధారపడిన చిరు వ్యాపారులు చితికి పోతున్నారని చెప్పారు. వారికి వెసలుబాటు కల్పించి మార్చి వరకు అవకాశం ఇవ్వాలని కోరారు. నాపరాయి పరిశ్రమపై ఆధారపడిన కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

పట్టణంలోనే కాకుండా గ్రామాల్లో కూడా ప్రమాదకరమైన విద్యుత్ తీగలు, స్తంభాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వాటిని సరి చేయాలన్నారు. ఇనుప స్తంభాలను తీసివేసి సిమెంటు స్తంభాలను వేయాలని కోరారు. విద్యుత్ ప్రమాదాల నుంచి ప్రజలను కాపాడాల్సిన బాధ్యత ఉందని ఎమ్మెల్యే వివరించారు.



## షాద్‌నగర్‌లో ఓట్ చోరీ..

కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న పట్టణవాసులు

**సొంత ఇల్లు లేదు.. కిరాయి దారులు కాదు**

**ఒక్క 14వ వార్డు లోనే 100 ఓట్ల గల్లంతు.**

**మున్సిపల్ కమిషనర్‌కు బిఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు**

**షాద్‌నగర్, జనవరి 5, ప్రభాతవార్త :** వార్డులో సొంత ఇల్లు లేదు.. అక్కడ కిరాయదారులు కూడా కాదు.. అయినా అక్కడ వంద దాకా దొంగ ఓట్లు జాబితాలో పుట్టుకొచ్చాయి.. ఇది ఎలా సాధ్యం.. అని ప్రశ్నిస్తున్నారు బీఆర్ఎస్ నాయకులు.. ప్రశ్నించడమే కాదు పురపాలిక మాజీ వైస్ ఛైర్మన్ ఎంఎస్ నటరాజన్, మాజీ కౌన్సిలర్ లు బచ్చలి నరసింహ, జిటి శ్రీనివాస్ తదితరులు ఈ వ్యవహారంపై మున్సిపల్ కమిషనర్ సునీతకు సోమవారం ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు ప్రకారం 14వ వార్డులో 2181, 22127, 22127/1, 22193, 2295 ఇంటి నెంబర్లలో సుమారు 919 ఓట్లు ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఓటర్ల పేర్లను వారు ఇక్కడ లేకపోయినా చేర్చారని వెల్లడించారు. దీనిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దొంగ ఓట్లుగా గుర్తించిన ఓట్ల జాబితాను కమిషనర్ ముందు ఉంచారు. దీనిపై కమీషనర్ సునిత స్పందిస్తూ ఈ వ్యవహారం పై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకుంటామని, దొంగ ఓట్లను జాబితా నుంచి తొలగిస్తామని హామీ ఇచ్చారు. పురపాలిక అధికారులు సకాలంలో మిగతా 2లో

## మనపై కొండంత నమ్మకంతో వస్తారు

**ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాల్సింది మీరే**

**ప్రజావాణిలో అధికారులకు అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి దిశానిర్దేశం**



ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 5, ప్రభాతవార్త :** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. దీనిలో జిల్లా వ్యాప్తంగ జిల్లా కలెక్టరేట్‌కు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ప్రజావాణిలో 109 దరఖాస్తులు (అర్జీలు) అందినట్లు తెలిపారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఇబ్బందులు పడుతూ వ్యయ ప్రయాసాలకు ఓర్చి ప్రజావాణిలో ఫిర్యాదులకు, దరఖాస్తులకు, వినతులకు జిల్లా అధికారులు స్పందిస్తారన్న నమ్మకంతో ప్రజలు ప్రజావాణికి వస్తున్నారని, వారి మిగతా 2లో

## యాలాలలో ఇసుక తోడేళ్లు



పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లు

**కాగ్నా, కాకరవేణి నదులను తోడేస్తున్న వైనం**

**కొత్తగా గెలుపొందిన ప్రజాప్రతినిధుల అండదండలు**

**ట్రాక్టర్‌కు రూ.2 వేలు సమర్పిస్తే చాలు**

**రాత్రింబవళ్లు ఐదారు ట్రిప్పుల రవాణా**

**మితిమీరిపోతున్న అధికారుల అవినీతి దాహం**

**యాలాల, జనవరి 5, ప్రభాతవార్త :** యాలాల మండలంలో ఇసుక చౌర్యం అరికట్టడం లేదు. జిల్లా అధికార యంత్రాంగం కట్టుదిట్టంగా వ్యవహరించాలని కిందిస్థాయి అధికారులను ఆదేశించినా ఫలితం కనిపించడం లేదు. యాలాల మండలం నుంచి ప్రవహిస్తున్న కాగ్నా, కాకరవేణి నదుల గుండా నిత్యం ఇసుక రవాణా జరుగుతోంది. పట్టుకున్నప్పుడే దొంగలు బయటపడుతున్నారు. లేకుంటే దర్జాగా రాజకీయ ముసుగులో తిరుగుతున్నారు. ఈ తతంగం ఒక్కటి కాదు, రెండు కాదు.. సుమారు 30 ఏళ్లుగా సాగుతూనే ఉంది. తరచూ వాహనాలు తనిఖీ చేయడం, కొన్ని ఇసుక వాహనాలను పట్టుకొని తూతూమంత్రంగా చర్యలు తీసుకుని వదిలేయడం పరిపాటిగా మారింది. ఇసుక దందా వల్ల అక్రమార్కులు ఎంత సంపాదిస్తారో.. అదే స్థాయిలో కొన్ని శాఖల అధికారులూ సంపాదిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. గతంలో నెలవారీ మామూళ్లు వసూలు చేసేవారు. ఇప్పుడా పరిస్థితి పూర్తిగా మారింది. రోజు వారీగా మామూళ్లు వసూలు చేస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్ మిగతా 2లో

## మహిళా సర్పంచ్ నోరు మూయించి...

**సర్పంచ్ భర్త, ఉప సర్పంచ్ ఇష్టారాజ్యం**

**గడ్డివాములు వేసి స్థలాలు కబ్జా**

**ఫారెస్ట్ అధికారుల అనుమతులు లేకుండా వందల చెట్లు నరికివేత**

**వార్డు సభ్యులకు సమాచారం లేకుండా ఏకపక్షంగా నిర్ణయాలు**

**ప్రజాదర్బార్‌లో గ్రామస్తుల ఫిర్యాదు**



సర్పంచ్ భర్త, ఉప్పసర్పంచ్‌పై ప్రజాదర్బార్‌లో డిపివోకి ఫిర్యాదుచేస్తున్న అప్పరెడ్డిగూడ గ్రామస్తులు

**మొయినాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండలం అప్పరెడ్డి గూడ గ్రామంలో మహిళ సర్పంచ్ ఉన్నా పెత్తనం అంతా ఆమె పతిదేవుడిదే. సర్పంచ్ భర్త అండతో ఉప సర్పంచ్ పెట్రేగిపోతు ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని సోమవారం ఆ గ్రామస్తులు ప్రజాదర్బార్‌లో ఫిర్యాదు చేశారు. ఉప సర్పంచ్ సర్పంచ్ భర్త అండతో పలు కాలనీల్లో గడ్డివాములు వేసి కబ్జాచేశారని ఆరోపించారు. ఇదేమిటని ప్రశ్నిస్తే వారిపై దాడిచేస్తు, దిక్కున్నచోట చెప్పుకొండి అంటూ బెదిరిస్తున్నారని వివరించారు. ఐదు సంవత్సరాల వరకు తనను ఎవరు ఏమిచేయలేరంటు దుర్భాష లాడుతున్నారని తెలిపారు.



కాలనీ రోడ్లపై గడ్డివాము వేసి కబ్జా చేసిన దృశ్యం

గ్రామ అభివృద్ధి విషయంలో కూడ ఉప సర్పంచ్, సర్పంచ్ భర్తతీరు సరిగాలేదన్నారు. వార్డు మెంబర్‌లను ఏ కార్యా క్రమానికి పిలవకుండా, సర్పంచ్ భర్త తన అనుచరులను పెట్టి పనులుచేస్తున్నారని ఆరోపించారు. ఫారెస్ట్ అధికారుల అనుమతులు లేకుండా వందల చెట్లను నరికించేశారని తెలిపారు.

ఇక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చేటుచేసుకోక ముందే సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు చేప్పట్టి పంచాయతీ పాలకవర్గంలో జరుగుతున్న దందాను అరికట్టాలని కోరారు.

## ఆదర్శ నియోజకవర్గంగా కొడంగల్

**కొడంగల్, జనవరి 5, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకువెళుతోందని ఏఐసీసీ కోఆర్డినేటర్ డాక్టర్ పీవి.రవిశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన కొడంగల్‌లో విలేకరులతో మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించడంతో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధిలో కొడంగల్ రూపురేఖలు మారుతూ రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మారనుందన్నారు. శ్రీమహాలక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవాలయం తిరుపతి తరహాలో అభివృద్ధి చెందే విధంగా సిఎం పూర్తి బాధ్యత తీసుకొని ప్రత్యేక శ్రద్ధతో రూ.158 కోట్లు వెచ్చించి అభివృద్ధి చేస్తుండడం హర్షణీయమన్నారు. అలాగే నియోజకవర్గంలో రూ.5వేల కోట్లతో రోడ్లు తదితర అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. వీటితో పాటు రూ.250 కోట్లతో కొడంగల్ ప్రాంతంలో ఎడ్యుకేషన్ అభివృద్ధి పనులు కొనసాగుతున్నందున అభివృద్ధిలో కొడంగల్ రూపురేఖలు మారనున్నాయని తెలిపారు.



సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎఐసిసి కోఆర్డినేటర్ రవిశేఖర్‌రెడ్డి



## నరేందర్ రెడ్డి నాయకత్వంలోనే పని చేస్తాం

**దుద్యాల్ మండల అధ్యక్షుడు చాంద్ పాషా**

**దుద్యాల్, జనవరి 5, ప్రభాతవార్త :** కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిపై సొంత పార్టీకి చెందిన కొంత మంది సీనియర్ నాయకులు చేసిన ఆరోపనలు అవాస్తవమని, ఎలాంటి అసమ్మతి లేదని దుద్యాల్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చాంద్ పాషా, కొడంగల్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు నరేశ్ గౌడ్ లు అన్నారు. సోమవారం మండల పరిధిలోని గౌరారం గ్రామంలోని ఓ ఫామ్ హౌస్ లో నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు చాంద్ పాషా మాట్లాడుతూ, గౌరారంలోని నా ఫామ్ హౌస్ కు నియోజవర్గంలోని కోస్గి, మద్దూర్, కొత్తపత్తి, మండలాలకు చెందిన నా మిత్రులు. సీనియర్ నాయకులు వచ్చిన మాట వాస్తవమే కానీ ఇక్కడ కూర్చోని టీ తాగాము తప్పా ఎలాంటి విశ్లేషన చేయలేదన్నారు. ఇక్కడ కూర్చోని ఉన్న ఫోటో ను సోషల్ మీడియాలో, పత్రికలలో వచ్చిన వార్త అవాస్తమని అన్నారు.సమావేవంలో సీనియర్ నాయకుడు విష్ణవర్ధన్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, బాబర్, పుర్ర రాఘవేందర్, ఎర్ర వెంకటయ్య, శ్యాసం వెంకటయ్య, బుగ్గప్ప, విశాల్, శివకుమార్, రమేష్, రాజు నాయక్, వెంకటయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

**మొయినాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :** చదువులో గొప్పగా రాణించి, చదువునేర్పిన గురువులకు, కన్నవారికి, పాఠశాలకు గొప్ప పేరుతేవాలని, పి.జగన్‌మోహన్ రెడ్డి అన్నారు, మొయినాబాద్ మున్సిపలిటిలోని పెద్దమంగళారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పెద్దమంగళారం కు చెందిన మాజి పిఏసిఎస్ చైర్మెన్ జగన్‌మోహన్ రెడ్డి, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తన సొంత నిధులతో పాఠపుస్తకాలను, డిక్షనరీలను 10వ తరగతి దాదాపు 70 మంది విద్యార్దులకు పంపిణీచేశారు. ఈ సందర్బంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమమని, జగన్‌మోహన్ రెడ్డి విద్యార్థులకు ఎప్పుడు అండగా ఉంటారని, గతంలో కూడ విద్యార్థులకు ఎన్నో బహుమతులు, తనకు తోచిన సహాయం సేవ కార్యాక్రమాలు చేశారని, ప్రభుత్వ బడిపిల్లల పట్ల ఎప్పుడు ప్రేమ ఆప్యాయత చూపిస్తారని గుర్తుచేశారు, ఈ కార్యక్రమంలో ఎం.వెంకట్‌రెడ్డి, ప్రభాకర్, ప్రధానోపాధ్యాయులు రఘునాథ్, మంజుల, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు,

## రైతులు రసాయన ఎరువులను తగ్గించాలి

**షాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :** రైతులు రసాయన ఎరువులను తగ్గించాలని దేవెళ్ల వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సురేష్‌బాబు అన్నారు. షాబాద్ మండల కేంద్రంలో రైతు వేదికలో సోమవారం భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు, రైతులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో విజయచంద్ర భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యకుడు దండు యాదవరెడ్డి, జిల్లా సహాయకార్యదర్శి సత్యనారాయణరెడ్డి సంఘం నాయకులు నర్సింహారెడ్డి, మల్లయ్య చిన్నయ్య చంద్రయ్యగౌడ్, చంద్రబాబు బందయ్య, సతీష్, రైతులు పాల్గొన్నారు.

## అసైన్డ్ భూమి రైతులకు శాశ్వత పట్టాలివ్వాలి

**షాబాద్, జనవరి 5, ప్రభాతవార్త:** రేగడిదస్వాడ, మక్తగూడలోని అసైన్డ్ భూమి రైతులకు శాశ్వత పట్టాలివ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పగడల యాదయ్య అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలంలో కలెక్టర్ నారాయణరెడ్డికి రేగడిదోస్వాడ సర్పంచ్ పావనిరమణారెడ్డి, మక్తగూడ సర్పంచ్ మానసనారాయణరెడ్డి, రైతులతో కలిసి వినతి ప్రతం అందజేశారు. ఈ కార్యక్రమంలో సినిష్టం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి దేవంధర్, మాజీ సర్పంచులు. శ్రీనివాస్ గౌడ్, రాములు, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ లేగటిదోసాడు. మక్తగూడ రైతులు ఉన్నారు.

## టెట్ నుండి మినహాయింపు తెచ్చే బాధ్యత పిఆర్‌టియూదే

**షాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :** టెట్ నుండి మినహాయింపు ఇప్పించే బాధ్యత పేజరేయుడేనని పీఆరే యూ జిల్లా. అధ్యక్షుడు మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం షాబాద్లో సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్ను నాయకులతో కలిసి అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్ రూల్స్ సాధించి త్వరలో డిప్యూటిడిఇవో వరకు ప్రమోషన్లు ఇప్పించే బాధ్యత పిఆర్ వాడేనన్నారు. త్వరలో పెండింగ్ బిల్లుఉ ఇచ్చేవిధంగా చూస్తామన్నారు. 2009 కన్నా ముందు నియామకం కాబడ్డ ఉపాధ్యాయులు వివరం కూడా ఆందోళన చెంచవద్దని. టెట్ అర్హత నుండి మినహాయిం వు ఇప్పించే బాధ్యత సంఘానిదేనన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర మహిళ బాద్యులు ముశీల, సంఘం మండల అధ్యక కార్యదర్శులు దేవిచరెడ్డి, తృష్ణ, నాయకులు వెంకటరమణ, ప్రవీన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జయలాజ్ బాజాపాషా ఆశోక్, మలేష్, గోపిచందు, సింహాద్రినాయుడు, ఎక్కణ్, దేవలత్కా రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంపొందించడమే లక్ష్యం

**షాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :** విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంపొందించడమే ప్రధాన లక్ష   ్యమని వెల్స్పున్ పౌండేషన్ జనరల మేనేజర్ సురేఖ అన్నారు. సోమవారం మండలంలోని నాందారాన్‌పేట్, దామర్లపల్లి గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల ప్రహరీ గోడలపై 40 మంది వి వాలండరీలు రంగు రంగుల ఆకర్షణీయమైన చిత్రాలను చిత్రీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మ్యూరల్ ఆర్ట్స్ ద్వారా పాఠశాల వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చి, విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంపొందించడమే ప్రధాన లక్ష   ్యమన్నారు. ఈ కార్యక్రమంలో వెల్స్పున్ ఫౌండేషన్ అసిస్టెంట్ మేనేజర్ పవనకుమార్, ప్రాజెక్టు కోఆర్డినేటర్ భద్రయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 7న మున్సిపల్ కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభం

**శామీర్‌పేట, జనవరి 5, ప్రభాతవార్త :** ఈ నెల 7వ తేదీన మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించటం జరుగుతుందని మూడు చింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దోసకాయల వెంకటేశ తెలిపారు. దీనిని ప్రారంభించటానికి మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, జిల్లా డిసిసి మాజీ అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్‌రెడ్డి, మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.నర్సింలుయాదవ్,జిల్లా గ్రంధాలయ చైర్మన్ బి.శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు మహేశ్‌గౌడ్‌లు విచ్చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగ నియోజకవర్గంలోని మున్సిపాల్టీల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మార్కెట్ కమిటీ డైరక్టర్లు, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కమిటీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ కమిటీల, ఇందిరమ్మ కమిటీల నాయకులు,మున్సిపాల్టీ పరిధిలోని కాంగ్రెస్‌పార్టీ నాయకులు అందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దోసకాయల వెంకటేశ కోరారు.

## ఓటర్ల స్థానాలు మారితే ఫిర్యాదు చేయండి

**అలీయాబాద్ మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్**

**శామీర్‌పేట, జనవరి 5, ప్రభాతవార్త :** అలియాబాద్ మున్సిపల్ వార్డుల ఓటరు డ్రాఫ్టు జాబితాపై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో కమిషనర్ చంద్రశేఖర్ సమావేశం నిర్వహించారు. సోమవారం శామీర్‌పేట మండలం అలియాబాద్ మున్సిపల్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో వార్డుల ఓటరు డ్రాఫ్టు జాబితాలపై కమిషనర్ చంద్రశేఖర్ సమావేశం ఏర్పాటు చేసి వాటి గురించి వివరించారు. ఈ సందర్భంగ కమిషనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ డ్రాఫ్టు జాబితాలోని 20వార్డుల్లో ఓటర్లను ప్రతి ఒక్కరు సరిచూసుకోవాలని, ఒక వార్డులోని ఓటరు పేరు మరో వార్డులో వచ్చినట్లు అయితే మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అదే విధంగ కొత్తగా ఓటరు నమోదు, తొలగించటం గురించి ఇఆర్‌ఓకు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్‌ఓ వేణుగోపాల్, టిపిఓ వికాస్, వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు తుంకి రమేశ్, కొరివి కృష్ణ, నర్సింహ్మారెడ్డి, నరేంద్రప్రసాద్,పలువురు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వార్డుల ఓటరు డ్రాఫ్టు జాబితాపై జరిగిన వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమావేశం జరిగిన దృశ్యం

# అనుమతులు లేకుండా రసాయనాల వ్యాపారం



ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న పూడూర్ గ్రామస్తులు

**మేడ్చల్, జనవరి 5. ప్రభాతవార్త :** కిష్టాపూర్ పూడూర్ కిష్టాపూర్ డివిజనల్ పరిధిలోని గోసాయిగూడలో నిర్మించిన గోదాముపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మేడ్చల్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో డిప్యూటి కమిషనర్ సుదాంశుకు పూడూర్ గ్రామస్తులతో కలిసి ఆ గ్రామానికి మల్లెల వెంకటేష్ ఫిర్యాదు చేశాడు. గోసాయిగూడలోని సర్వే నెంబర్ 20లో అక్రమంగా గోదాము నిర్మించారని, ఎలాంటి వ్యాపార అనుమతి లేకుండా ముడి రసాయనాలకు డంప్ చేసి ఆ రసాయనాలను డ్రమ్ముల్లో మార్పు చేసే వ్యాపారము చేస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నాడూ అనుమతి లేకుండా చేస్తున్న ఈ వ్యాపారంతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడమే కాకుండా, భూ మార్పిడి లేకుండా వ్యవసాయ భూమిలో గోదాము నిర్మించి రసాయనాల వ్యాపారం చేస్తుండంతో తీవ్ర దుర్వాసన వస్తున్నదని పేర్కొన్నాడు. దీంతో పరిసర ప్రాంతం వాయు కాలుష్యం ఏర్పడి ఇబ్బందిగా మారిందని, ప్రమాద నివారణకు కూడ ఎలాంటిచర్యలు తీసుకోలేదని, పర్యావరణ నిబందలకు విరుద్ధంగా, అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన ఈ గోదాము పై చర్యలు తీసుకోవాలని కోరాడు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రంగయ్య, శ్రీధర్, సత్యనారాయణరెడ్డి, శ్రీశైలం, కృష్ణయాదవ్, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్షణకాలం పొరపాటు వల్ల జీవితాలు రోడ్డున పడతాయి

**సిఐ విజయ్ కుమార్, ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్**

**షాద్‌నగర్, జనవరి 5, ప్రభాతవార్త :** ఒక్క క్షణకాలం పొరపాట్ల వల్ల జీవితాలు రోడ్డున పడతాయి.. కుటుంబాలు దిక్కు లేకుండా పోతాయి.. అందుకే ఆలోచించండి.. వాహనాలు నడిపేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోండి.. అంటూ పట్టణ సీఐ విజయ్ కుమార్, ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్, ఆర్టిఏ వాసు డ్రైవర్లకు సూచించారు. రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని స్కూల్ మేనేజ్మెంట్, స్కూల్ బస్సుల డ్రైవర్లు, లారీ డ్రైవర్ లకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవర్లు వాహనాలను ఎలా జాగ్రత్తగా నడపాలి.. మేనేజ్మెంట్ల నిర్వహణ ఎలా ఉండాలి.. వాహనాలను కండిషన్లో ఎలా పెట్టుకోవాలి.. వాహనాలు నడిపేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. ముఖ్యంగా విద్యార్థులతో వాహనాలు నడిపేటప్పుడు ఎలా వ్యవహరించాలి.. తదితర అంశాలను డ్రైవర్లకు తెలియజేశారు.

రోడ్డు ప్రమాదాల కారణంగా జీవితాలు నాశనం కాకుండా ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా వారు సూచించడం జరిగింది.

## బిఆర్ఎస్ హయాంలో అక్షరానికి అధోగతి..

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విమర్శలు**

**షాద్‌నగర్, జనవరి 5, ప్రభాతవార్త :** దేశంలో స్వాతంత్రం వచ్చాక ప్రతి ఒక్కరు విద్యాభివృద్ధిని ప్రథమ లక్ష   ్యంగా భావించి ముందుకు సాగారు.. కానీ పదేళ్ల పాలించిన బీఆర్ఎస్ మాత్రం అక్షరానికి అధోగతి పట్టించింది.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తిరిగి విద్యాలయాలకు పూర్వ వైభవం తెస్తుంది.. అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. అసెంబ్లీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ దేశానికే ఆదర్శంగా మారబోతున్నాయని పేర్కొన్నారు.షాద్ నగర్ నియోజకవర్గానికి అలాంటి పాఠశాలను మంజూరు చేయడమే కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా వచ్చి శంకుస్థాపన చేయడం గర్వకారణం అని అన్నారు. ఈ పాఠశాల పనులు ప్రస్తుతం శరవేగంగా కొనసాగుతున్నాయని వెల్లడించారు.ఇక్కడ విద్యార్థులకు అన్ని వసతులు ఉంటాయని స్పష్టం చేశారు. ఇంత మంచి పాఠశాలలు నిర్మిస్తున్న సిఎంకు కృతజ్ఞతలు చెప్పడంతో పాటు, తనకు మాట్లాడే అవకాశం కల్పించిన స్పీకర్ ప్రసాద్ రావుకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

## దళిత బహుజన రాష్ట్ర సభలను విజయవంతం చేయాలి

**దోమ, జనవరి 5 ప్రభాతవార్త :** మన హక్కులను మనమే రక్షించుకోవాలి,మన అబివృద్ధి మనమే సాదించు కోవాలని దళిత బహుజన శ్రామిక యూనియన్ దోమ మండల అధ్యక్షులు ఏ నర్సిములు అన్నారు. సోమవారం నాడు దోమ మండల కేంద్రములో దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర మహాసభలపై వాల్‌పోస్టర్ విడుదల చేశారు.ఈ సందర్బముగ మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్‌లో ఉన్నత విద్యకు అదిక నిదులు కెటాయించాలని, పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు కేటాయింపులు పెంచి వెంటనే నిదులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం వద్ద ఉన్న భూసమస్యలను వెంటనే పరిష్కరించాలని భూమిలేని బహుజనులకు భూమి ఇవ్వాలని కోరారు.ఈ సందర్బముగ దోమ మండల నూతన కమిటిని ఎన్నుకున్నారు.అద్యక్షులుగా ఎ.నర్సిములు, (మైలారం), ఉపాద్యాక్షులుగా వెంకటయ్య,కార్యదర్శిగా ఎచ్.నర్సిములు(లింగన్‌పల్లి), రాష్ట్ర కార్యదర్శిగా నర్సిములు (పాలెపల్లి)జిల్లా సభ్యులు జాకటివెంకటయ్య, (దోమ) కమిటి సభ్యులు వెంకటయ్య, చందునాయక్, రవినాయక్, రమేశ్‌బాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## రైలులోంచి జారిపడి యువకుడి మృతి

**వికారాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :** రైలు లోంచి జారిపడి ఓ యువకుడు తీవ్రగాయాలై మృతి చెందిన సంఘటన వికారాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. తాండూరు మండలం అంతారం గ్రామానికి చెందిన మహేష్(21) ఓ కాంట్రాక్టర్ దగ్గర విద్యుత్ పన ులు చేస్తున్నాడు. సోమవారం ఉదయం వికారాబాద్ నుంచి తాండూరు వైపు రైల్లో వెళ్తున్నాడు. ధారూరు సమీపంలోకి రాగానే మహేష్ రైల్లో నుంచి జారి కింద పడ్డాడు. ఈ ప్రమాదంలో రైలు చక్రాలు రెండు కాళ్లపై నుంచి వెళ్లడంతో కాళ్ళు నుజ్జునుజ్జుఅయ్యాయి. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం మహేష్‌ను ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో మహేష్ ను హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు అప్పటికే మహేష్ చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ మేరకు వికారాబాద్ రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

## ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కరించాలి

**వికారాబాద్, జనవరి 5, ప్రభాతవార్త:** ప్రజావాణి లో వచ్చిన ప్రజా ఫిర్యాదుల ు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశం హాలు నందు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 85 ఫిర్యాదులు వచ్చాయని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యల ు కలెక్టర్ తో పాటు ఇంచార్జి అదనపు కలెక్టర్ రాజేశ్వరి, అదనపు కలెక్టర్ సుదీర్, ట్రైని కలెక్టర్ హర్ష చౌదరి, డీఆర్ఓ మంగీ లాల్, ఆర్డీఓ వాసుచంద్ర, డీఆర్డీఓ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. పెన్షన్, వ్యవసాయం, గృహనిర్మాణ శాఖ, భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులు వచ్చాయని, అట్టి ఫిర్యాదుల ు సంబంధిత అధికారులు దరఖాస్తు ల ు పెండింగ్ లో ఉంచ కుండా ప్రజల సమస్యల ు సత్వరమే పరిష్కరించెందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పలు శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



జన విజ్ఞాన వేదిక సైన్స్ క్యాలండర్‌ను ఆవిష్కరించిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి

## విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం అవసరం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 5, ప్రభాతవార్త :** విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం అవసరమని, విజ్ఞానం పుస్తకాలకే పరిమితం కాకుండ ప్రజల రోజువారీ జీవితంలో భాగం కావాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి పేర్కొన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ మనుచౌదరి తన ఛాంబర్‌లో జన విజ్ఞాన వేదిక సైన్స్ క్యాలండర్‌ను ఆవిష్కరించారు. కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ సైన్స్ క్యాలండర్‌లోని అంశాలు చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరికి విజ్ఞాన సందేశం అందించేలా ఉన్నట్లు తెలిపారు. రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించటమే జన విజ్ఞాన వేదిక లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు ఆనంద్‌కుమార్, ఎం.శ్రీనివాస్, తోట శ్రీనివాస్, ఎస్‌కె బురాన్, మల్లయ్య చారి, శంకర్, సిహెచ్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## యాలాలలో ఇసుక తోడేళ్లు

(మొదటి పేజీ తరువాయి)

ఇసుక రవాణా చేసేందుకు రోజుకు రూ.2 వేలు చొప్పున మామూళ్లు ఇవ్వాలని సంబంధిత అధికారులు హుకూం జారీ చేస్తున్నారు. దాంతో గత రెండేళ్లుగా రోజూ వారీ మామూళ్లు వసూలు అవుతున్నట్లు సమాచారం. ఒక్కో ట్రాక్టర్ రూ.2 వేలు మామూళ్లు ఇచ్చి రాత్రింబవళ్లు ఐదారు ట్రిప్పుల వరకు ఇసుక రవాణా చేస్తున్నారు. అలా నిత్యం పెద్ద సంఖ్యలో ట్రాక్టర్లు తరలిస్తున్నారు. ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని అధికారులను ఆదేశించినా కిందిస్థాయి అధికారులు కక్కుర్తి పడి చాటుమాటుగా నడిపిస్తున్నారు. దీనిపై ఆయన చాలా సీరియస్‌గా తీసుకుని పలువురు అధికారులకు వార్నింగ్ కూడా ఇచ్చారు. కానీ పూర్తిస్థాయిలో అరికట్టలేకపోయారు. ఇటీవల కొత్త ఎస్పీ స్నేహామెహరా బాధ్యతలు చేపట్టిన తర్వాత కాస్త కట్టడి మొదలైంది. గతంతో పోల్చుకుంటే సగానికి సగం కట్టడి చేశారు. యాలాల మండల కేంద్రానికి చెందిన కొంతమంది ఇందిరమ్మ ఇండ్ల పేరిట కాగ్నా, కాకరవేణి నదులను తోడేస్తున్నారు. కానీ వారికి ఎలాంటి అనుమతులు లేవని తెలిసింది. తహశీల్దార్ నుంచి అనుమతులు పొందకుండా సోమవారం ఉదయం యాలాల మండలం విశ్వనాథ్‌పూర్ నుంచి బయలుదేరిన రెండు ఇసుక ట్రాక్టర్లను స్థానికులు పట్టుకున్నారు. వారి మధ్య గొడవ కూడా జరిగింది. వెంటనే యాలాల పోలీసులకు సమాచారం ఇచ్చినా స్పందన లేకపోవడంతో 100కు డయల్ చేశారు. అప్పటికి స్పందన లభించింది. పోలీసులు రావడంతో ఇద్దరు డ్రైవర్లు రెండు ఇసుక ట్రాక్టర్లతో పరారీ అయ్యారు. మరో రెండు ట్రాక్టర్లను సీజ్ చేశారు. ఈ తతంగం కొత్తగా గెలుపొందిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల అండదండలతో సాగిస్తున్నట్లు తెలిసింది.

**కేసు నమోదు చేశాం : ఎస్సై విఠల్**

ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేశామని యాలాల ఎస్సై విఠల్‌రెడ్డి తెలిపారు. విశ్వనాథ్‌పూర్ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తుల గురించి సమాచారం రావడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి వెళ్లి పట్టుకున్నామని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా వెనక ఎంతటి వారున్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఇసుక మామూళ్లు ఎవరైనా ఇచ్చినా, తీసుకున్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. పోలీసుశాఖకు ఎవరూ డబ్బులు ఇవ్వవద్దని సూచించారు. ఒకవేళ తమ సిబ్బంది లంచాలు తీసుకున్నట్లు తెలిస్తే ఉన్నతాధికారులకు నివేదిస్తామని స్పష్టం చేశారు.

## షాద్‌నగర్‌లో ఓట్ చోరీ

(మొదటి పేజీ తరువాయి)

స్పందించకుంటే దీనిపై పోరాటం చేస్తామని నాయకుల హెచ్చరించారు. గతంలో ఆర్డీవో అధికారికి ఇచ్చిన ఫిర్యాదు పత్రాన్ని కూడా మీడియాకు విడుదల చేశారు.

## మనపై కొండంత నమ్మకంతో వస్తారు

(మొదటి పేజీ తరువాయి)

నమ్మకాన్ని నిలబెట్టాల్సిన అవసరం అధికారులపై ఉందని అన్నారు. ఎలాంటి జాప్యం లేకుండ ధరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. తిరస్కరించే ధరఖాస్తులను కూడ కారణాలను తప్పనిసరి తెలియజేయాలని ఆర్జీదారులకు సూచించారు. స్వీకరించిన ధరఖాస్తులపై తీసుకున్న చర్యలను ఆన్‌లైన్‌లో వెంట వెంటనే నమోదు చేయాలని అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, జిల్లా సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరత లేదు

(మొదటి పేజీ తరువాయి)

యూరియా అందుబాటులో ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారికి సూచించారు. ఈ నెల 4వ తేదీ నాటికి జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో మొత్తం 173.025ఎంటి, ప్రైవేట్ డీలర్ల వద్ద 210.06ఎంటి, మార్క్‌ఫెడ్ బఫర్‌లో 405.135ఎంటిల యూరియా స్టాక్ ఉందని వివరించారు. మొత్తం జిల్లా వ్యాప్తంగ 788.22మెట్రిక్ టన్నులు స్టాక్ ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నోడల్ అధికారి ఆశాకుమారి, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ, డిసిఓ వెంకట్‌రెడ్డి, డిఎం మార్క్‌ఫెడ్ శ్రీదేవి పాల్గొన్నారు. రాష్ట్ర కమిషనర్, డైరక్టరేట్ ఆఫ్ అగ్రికల్చర్ కార్యాలయం నుంచి నోడల్ అధికారి ఆశాకుమారి మేడ్చల్ జిల్లాలోని దేవరయాంజాల్, హకీంపేట్‌లలో రైతుల సిండికెట్ కోఆపరేటీవ్ సొసైటీ హకీంపేట్, దేవరయాంజాల్‌లో కొనసాగుతున్న యూరియా స్టాక్ పాయింట్లను ఆమె సందర్శించి పరిశీలించారు. యూరియా స్టాక్, నిల్వలు పరిస్థితిని పరిశీలించి రైతులకు సరఫరా సజావుగా జరగాలని సూచించాఉ. రైతులకు యూరియా అందుబాటులో ఉందని రైతులు తమ అవసరాన్ని నిమిత్తం యూరియా కొనుగోలు చేసుకోవాలని ఆమె సూచించారు. ఆమెతో పాటు సంబంధిత వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## పదవతరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాస్‌లు

**శామీర్‌పేట, జనవరి 5, ప్రభాతవార్త :** తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవతరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాస్‌లు నిర్వహిస్తున్నందున ప్రతి రోజు సాయంత్రం సమయంలో ఉచితంగా రెండు నెలల పాటు స్నాక్స్‌ను అందించనున్నట్లు శామీర్‌పేట ఉమ్మడి మండల మాజీ ఎంపిపి బి.చంద్రశేఖర్‌యాదవ్ తెలిపారు. విద్యార్థులు టెన్త్‌లో కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆయన సూచించారు. సోమవారం శామీర్‌పేట మండలంలోని తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి బి.చంద్రశేఖర్‌యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్దతో కష్టపడి చదువుకుంటేనే మంచి ఫలితాలు మంచి భవిషత్ ఉంటుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల్లో నిరక్షరాస్యులకు అన్యాయం

**అసెంబ్లీలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**షాద్‌నగర్, జనవరి 5, ప్రభాతవార్త :** మహిళా సంఘాలలో బుక్ కీపింగ్ వ్యవస్థను వాడుకొని నిరక్షరాస్యలైన మహిళలకు అన్యాయం చేసేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ ఈ సమస్యను మంత్రి సీతక్క దృష్టికి తీసుకువచ్చారు. ఈ వ్యవస్థ కొనసాగకుండా అణిచివేయాలని కోరారు. అదేవిధంగా ఇందిరా శక్తి గురించి మాట్లాడుతూ ఇందిరా శక్తి కింద చేనేత చీరల పంపిణీ పై మహిళల సంతోషంగా ఉన్నారని అన్నారు. అదేవిధంగా మహిళల కోసం సోలార్, క్యాంటీన్లు, బస్సుల నిర్వహణ వంటివి ఏర్పాటు చేయడం చాలా సంతోషమని అన్నారు.షాద్ నగర్ నియోజకవర్గంలో కూడా చాలామందికి ఈ మంజూరయ్యాయని గుర్తు చేశారు. అదేవిధంగా మహిళలకు వడ్డీ లేని రుణాలు కూడా అందిస్తున్నట్టు వెల్లడించారు. గ్రామస్థాయిలో గ్రామ సంఘాల విషయంలో మాత్రం చిన్న చిన్న ఇబ్బందులు ఉన్నాయని ఇలాంటి వాటిపై దృష్టి పెట్టి తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని సూచించారు.



ఎమ్మెల్యే శంకర్

## సరిపడ యూరియా అందుబాటులో ఉంది

**షాద్‌నగర్ ఎడిఎ రమాదేవి**



**షాద్‌నగర్, జనవరి 5, ప్రభాతవార్త :** రైతుల అవసరం మేరకు యూరియా అందించాలని షాద్ నగర్ సహాయ వ్యవసాయ సంచాలకులు రమాదేవి సూచించారు. సోమవారం షాద్నగర్ సహాయ వ్యవసాయ సంచాలకులు కార్యాలయంలో ఏడిఏ రమాదేవి, ఫరూక్నగర్ మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్ ఆధ్వ ర్యంలో డీలర్లకు అవగాహన సదస్సును నిర్వహిం చడం జరిగింది. రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ జిరాక్స్‌ను తీసుకొని యూరియాను నిబంధనల మేరకు విక్రయించాలని సూ విక్రయించాలని సూచించారు. ఇప్పటివరకు యాసంగిలో ఫరూక్నగర్ మండలంలో 200 మెట్రిక్ టన్నుల (4450 బ్యాగులు) యూరియా సరఫరా అయింది అని అదే విధంగా ఈ సీజన్ గాను ఇంకా 1800 మెట్రిక్ టన్నులు (40000 బ్యాగుల) యూరియా రానుందని తెలపడం జరిగింది.

## నందిగామ రాంరెడ్డి సేవలు మరువలేనివి

**ఎమ్మెల్యే తీవ్ర దిగ్భ్రాంతి**

**షాద్‌నగర్, జనవరి 5, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నందిగామ గ్రామానికి చెందిన జిల్లెల రాంరెడ్డి పార్టీకి, ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన లేని లోటు తీర్చలేనిదని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఐఎన్టీయూసీ నాయకుడిగా సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంతో ప్రజా నాయకుడిగా పేరుందిన జిల్లెల్ల రాంరెడ్డి అలియాస్ నందిగామ రాంరెడ్డి మృతి చెందడం అత్యంత బాధాకరమని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సోమవారం రాంరెడ్డి మృతి చెందిన సమాచారం తెలుసుకొని ఆయన హైదరాబాద్లో చికిత్స పొందుతున్న ప్రైవేట్ ఆస్పత్రి వద్దకు వెళ్లారు. రేపు ఆరో తేదీన నందిగామలో ఉదయం 11గంటలకు రామ్ రెడ్డి అంత్యక్రియలు జరుగుతాయని ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి రావాలని ఆయన కోరారు.

## అంజయ్య యాదవ్‌కు ముదిరాజ్ సంఘం నేతల శుభాకాంక్షలు

**షాద్‌నగర్, జనవరి 5, ప్రభాతవార్త :** షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ను సోమవారం ఉదయం చౌదరిగుడా మండలం జాకారం గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం, మత్స్యకారుల సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## వెల్చాలను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి

**మోమిన్‌పేట్, జనవరి 5, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వెల్చాల్ గ్రామ న ూతన సర్పంచిగా ఎన్నికైన కావలి శ్రీనివాస్, ఉప సర్పంచ్ రాజుల రమేష్ ముదిరాజ్ లు సోమవారం మండల కేంద్రంలో సర్పంచ్ ఉపసర్పంచ్ కార్యదర్శుల పరిచయ కార్యక్రమంలో పాల్గొని అనంతరం స్థానిక ఎంపీడీవో సృజన సాహిత్య ు, ట్రైనీ కలెక్టర్ పూజ, తహశీల్దార్ రవీందర్, డిప్యూటీ తాసిల్దార్ రవీందర్ దత్తు , హౌసింగ్ డిఈ ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం వారు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా నిలపాలని వారు సూచించారు. అందుకు తమ యొక్క సహాయ సహకారాలు అందిస్తానని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడివో సృజన సాహిత్యకు సర్పంచుల సంఘం అభినందన

**మోమిన్‌పేట్, జనవరి 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కోల్కుకుంద గ్రామ నూతన సర్పంచిగా ఎన్నికై తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కరణం కీర్తి రామకృష్ణ సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో సర్పంచ్ ఉప సర్పంచ్ కార్యక్రమంలో పాల్గొని ఎంపిడిఓ సృజన సాహిత్య ను సన్మానించారు.

అనంతరం ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో సర్పంచుల సమస్యల ు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఎంపీడీవో సృజన సాహిత్య, కరణం కీర్తి రామకృష్ణ ను అభినందించారు. మారుమూల గ్రామం నుండి సర్పంచిగా ఎన్నికై రాష్ట్రస్థాయిలో సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం సంతోషించదగ్గ విషయమన్నారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సదానందం, ట్రైని కలెక్టర్ పూజ, ఆ గ్రామ ఉపసర్పంచ్ మహేందర్ రెడ్డి, కార్యదర్శి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలి

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహణ పకడ్బందీగా ఉండేలా చూడాలని, మట్కా, జూదం, గంజాయి ఇతర అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. ఎన్ఫోర్స్‌మెంట్ చర్యల ు మరింత పెంచాలని, అలాంటి కార్యకలాపాల్లో పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్లలో 5ఎస్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని, రికార్డుల నిర్వహణ పారదర్శకంగా ఉండాలని తెలిపారు. ప్రతి కేసు వివరాల ు సకాలంలో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలు పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, నాన్-బైలబుల్ వారెంట్లు పెండింగ్ లేకుండా అమలు చేయాలని, కోర్టులతో సమన్వయం పెంచుకోవాలని పేర్కొన్నారు. ఫిర్యాదుదారులకు తక్షణ స్పందన అందించి నమ్మకం పెంపొందించాలని సూచించారు.

మహిళల భద్రత, పిల్లల రక్షణ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విషయంలో అత్యంత సున్నితంగా, కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు.

పాత నేరస్థులు, రౌడీ షీటర్లు, అ నుమానాస్పద వ్యక్తులపై నిరంతర నిఘా కొనసాగించాలని, గ్రేవ్ కేసులలో పక్కా ఆధారాలతో దర్యాప్తు పూర్తి చేసి నిందితులకు శిక్ష పడేలా చూడాలని స్పష్టం చేశారు. గత నెలలో విధుల్లో చాకచక్యంగా వ్యవహరించి కేసులు చేధించడంలో ప్రతిభ కనబరిచిన ధారూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘురాములు, పరిగి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ సిబ్బంది నరేష్, రామకృష్ణ, పాండురంగం, మున్నయ్య, దస్తప్ప, ప్రతాప్ సింగ్, జమీల్, అనిల్‌కుమార్ ల కు నగదు రివార్డులను ఎస్పీ అందజేసి అభినంధించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, డీసీఆర్‌బీ డీఎస్పీ జానయ్య, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, తాండూర్ డీఎస్పీ ఎన్.యాదయ్య, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, ఏఆర్ డీఎస్పీ వీరేష్, ఏఓ ఖాజామోహినొద్దీన్ పాల్గొన్నారు.


సన్మానం పొందిన సర్పంచులతో ఎంపీడీవో కుసుమ మాధురి

## ఆదర్శవంతమైన పాలన అందించాలి

**ఆమనగల్లు, జనవరి 5, ప్రభాతవార్త :** ఆదర్శవంతమైన పాలనతో గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని ఆమనగల్లు ఎంపిడిఒ కుసుమ మాధురి అన్నారు. అభివృద్ధితోపాటు ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించి వాటి పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని ఆమె సూచించారు. ఆమనగల్ మండల పరిధిలోని 13 గ్రామ పంచాయతీల సర్పంచులను సోమవారం మండల పరిషత్ సమావేశహాలులో ఎంపిడిఒ కుసుమ మాధురి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. 13 పంచాయతీల సర్పంచులు ఆకుతోటపల్లి నరేందర్ రెడ్డి, శంకర్ కొండ తండా మన్నీ రాములు చింతల పల్లి కొప్పు యాదయ్య, మంగళపల్లి మోనిక, మేడిగడ్డ రాజేశ్వరి మల్లేష్ నాయక్, శెట్టిపల్లి జంగమ్మ, పోలేపల్లి వెంకటయ్య, కొత్త కుంట తండా కేతావత్ పత్య, చిన్నంపల్లి ప్రశాంతి, కోనాపూర్ బెల్లంకొండ శ్రీలత, రాం నుంతల శ్రీను నాయక్, సీతారాం నగర్ తండా బాణావత్ సరిత, సింగంపల్లి శానమోని సత్యం లను ఎంపిడిఒ కుసుమ మాధురి కార్యాలయ సిబ్బందితో కలిసి సర్పంచులను శాలువాలు పూలమాలలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ సర్పంచులపై ప్రజలు బృహత్తరమైన బాధ్యతను అప్పగించారని, ప్రజా పతినిధులు ప్రభుత్వ అధికారుల సమన్వయంతో పనిచేసి ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులతో యువ సర్పంచ్ జగన్ ముందడుగు

-తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా బోర్ మోటర్లు ప్రారంభం


బోరు మోటరు ప్రారంభిస్తున్న మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి ,సర్పంచ్ జగన్,తదితరులు

**కొత్తూరు, జనవరి 5, ప్రభాతవార్త:** కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో గ్రామ ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ ఆధ్వర్యంలో సోమవారం రెండు బోర్ మోటర్లను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి హాజరై సర్పంచ్ జగన్‌తో కలిసి బోర్ మోటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ, సర్పంచిగా గెలిచిన కొద్ది రోజుల్లోనే యువ సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ ప్రజా సంక్షేమానికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమని ప్రశంసించారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి తక్షణమే స్పందించడం సర్పంచ్ బాధ్యతా యుతమైన నాయకత్వానికి నిదర్శనమని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ మాట్లాడుతూ, గ్రామంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యగా ఈ బోర్ మోటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పెంజర్ల సెక్రటరీ గౌస్, ఉప సర్పంచ్ శాంతన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి రమేష్, వార్డ్ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆశీర్వాదమే నా బలం
## సర్పంచ్ దయానంద్ గుప్తా

**కొత్తూరు, జనవరి 5, ప్రభాతవార్త:** కొత్తూరు మండలం గుడూరు గ్రామపంచాయతీ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తాను ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. సోమవారం కొత్తూరు మున్సిపల్ కేంద్రంలోని మందోని బాయి మైసమ్మ ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు దయానంద్


సర్పంచ్ దయానంద్ గుప్తాను సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు

గుప్తాకు పూలమాలలు, శాలువాలు సమర్పించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో సర్పంచ్‌గా ఎన్నిక కావడం గర్వకారణమని వారు పేర్కొన్నారు. అనంతరం సర్పంచ్ దయానంద్ గుప్తా మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆర్యవైశ్య సంఘం చేసిన సన్మానం తనకు మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఉప్పల రాఘవేందర్, ప్రకాష్, మనోహర్, మల్లిపెద్ది అనిల్ కుమార్, మహేందర్, గుబ్బ కిరణ్, వెంకటేష్, శివ సతీష్, మల్లికార్జున్, వీరస్వామి బి, వాసు కె, సుదర్శన్, ఎం సాని శివకుమార్, కలకొండ వీరన్న, కలకొండ రమేష్, సిహెచ్ శివయ్య, ఎం కిరణ్ కుమార్, బి సురేష్, కర్నాటి రమేష్, బియ్యం శీను, రవీందర్, కొడిచెర్ల శీను, తదితర గ్రామ నాయకులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి రైతు ఫార్మర్ ఐ.డి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి
### పి.ఎం కిసాన్ సహాయానికి ఫార్మర్ ఐడి తప్పనిసరి
### మండల వ్యవసాయ అధికారి అనురాధ

**మొయినాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర రైతులకు ఫార్మర్ ఐ.డి కార్డును రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అవగాహన కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి అనురాధ ఏర్పాటుచేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాన రాష్ట్రంలో రైతులకు ఫార్మర్ ఐ.డి కార్యానరకమం ప్రారంభించారు, ఈ కార్యక్రమం ద్వారా రైతులు కేంద్ర రాష్ట్ర వ్యవసాయ పథకాల లబ్ధిని సులభంగా పొందవచ్చని తెలిపారు. పి.ఎం కిసాన్ సహాయానికి ఫార్మర్ ఐడి తప్పనిసరి అన్నారు. రైతు వివరాల ఖచ్చితంగా నమోదు వల్ల పారదృకత పెరుగుతుందన్నారు. రుణాలు సబ్సిడీలు, రుణాలు మరియు ప్రభుత్వ పథకాలు త్వరగా అందుతాయని గుర్తుచేశారు. ఒకే ఐడి ఉంటే నేరుగా లబ్ధి బ్యాంకు ఖాతాలోకి వస్తుందని, భవిష్యత్ పథకాల ప్రయోజనాలు సులభం స్పష్టమైన గుర్తింపుతో మోసాలు తగ్గుతాయని, రైతులకు ఫార్మర్ ఐడితో ఎంతో ప్రయోజం ఉంటుందన్నారు. ఐడి నిమిత్యం రైతులు వారి యొక్క ఆధార్ కార్డు నంబర్, భూమి పాస్‌బుక్ వివరాలు, ఆధార్ నెంబర్‌కు లింక్ అయి ఉన్నటువంటి మొబైల్ నెంబర్ తప్పనిసరి అని గుర్తుచేశారు. రైతు వేదికలో ఉచితంగా నమోదు చేస్తారని, లేదా మీసేవాలో 15 రూపాయలతో చేసుకోవచ్చన్నారు.

### ఓటరు జాబితా సవరణపై
## అఖిలపక్ష నాయకులతో సమావేశం


అఖిలపక్ష నాయకులతో మాట్లాడుతున్న మున్సిపల్ కమీషనర్

**కొడంగల్,జనవరి 5,ప్రభాతవార్త:** కొడంగల్ పురపాలిక కార్యాలయంలో సోమవారం మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్ అఖిలపక్ష నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ త్వరలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితా సవరణకు ఈనెల 9వ తేదిలోపు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈనెల 10న తుది ఓటరు జాబితాను విడుదల చేయడం జరుగు తుందన్నారు. ఈ సమావేశంలో అఖిలపక్ష పార్టీల నాయకులు ఎండీ. ముస్తాక్, ఆర్. మోహన్ రావు , జీ. రమేష్‌బాబు, శ్యాంసుందర్, ఎస్బీగుల్షన్ తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను సన్మానించిన వజ్రేశ్‌యాదవ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 5, ప్రభాతవార్త:**
నూతన సంవత్సరం సందర్భంగా టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను


టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను నూతన సంవత్సరం సందర్భంగ మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన దృశ్యం

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

**కొడంగల్,జనవరి 5,ప్రభాతవార్త:** మండల పరిధిలోని రుద్రారం జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో 1980.81 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటిరియల్‌ను అందజేశారు. సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 1980,81 బ్యాచ్‌కు చెందిన ప్రస్తుత కొడంగల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ అంబయ్యగౌడ్‌తో పాటు అదే బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులకు స్టడీమెటిరియల్ అల్ ఇన్ వన్ బుక్స్‌తో పాటు పెన్నులు,పరీక్షా ప్యాడ్‌లను 50 మంది విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల జీవితాల్లో 10వ తరగతి తొలిమెట్టని కృసి పట్టుదలతో చదువుకొని ఇటు తల్లిదండ్రులు,అటు పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాద్యాయుడు ఆశప్ప,ఉపాద్యాయుడు మల్లప్ప, మల్కయ్య కోమటి,రేణుక,వీరేందర్‌రెడ్డి ,భీంరెడ్డి ,శ్రీనివాస్‌రెడ్డి,లక్ష్మప్ప,ఎంపీడీఓ,గ్రామసర్పంచ్ ఎల్లప్ప, ఉప సర్పంచ్,ఆనంద్‌రెడ్డి,మాజీ సర్పంచ్ దామోదర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి,మాజీ ఎంపిటిసితో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్దులకు స్టడీ మెటిరియల్‌ను అందజేస్తున్న పూర్వ విద్యార్దులు

## జీ రామ్ జీ పథకంపై ప్రతిపక్షాల దుష్ప్రచారం

- ప్రజలు నమ్మవద్దు
-ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి



మాట్లాడుతున్న ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**చేవెళ్ల, జనవరి 5, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన జీ రామ్ జీ పథకానికి చట్టబద్ధత కల్పించిన నేపథ్యంలో, ఈ పథకంపై ప్రతిపక్ష పార్టీలు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నాయని భాజపా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు. చేవెళ్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పేదలు, కార్మిక వర్గాలకు పని–ఆహార భద్రత కల్పించడమే లక్ష ్యంగా కేంద్ర ప్రభుత్వం జీ రామ్ జీ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. అయితే ఈ పథకం అమలును జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు ప్రజల్లో అపోహలు సృష్టిస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. జీ రామ్ జీ పథకానికి చట్టబద్ధత కల్పించడంతో ఇకపై ఎలాంటి ప్రభుత్వం వచ్చినా దీనిని రద్దు చేసే అవకాశం లేదని, ఇది పేదలకు శాశ్వత హక్కుగా మారిందని విశ్వేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలు ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని నమ్మకుండా వాస్తవాలను గుర్తించాలని ఆయన కోరారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అందుకే ప్రతి పథకాన్ని పారదర్శకంగా, ప్రజల మేలు కోసమే అమలు చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం, భాజపా చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అతెల్లి అనంతరెడ్డి, పార్టీ నాయకులు ఆంజనేయులు గౌడ్, కుంచెం శ్రీనివాస్, వెంకటరెడ్డి, మాణిక్య రెడ్డి, శర్వలింగం, వెంకట్ రామ్ రెడ్డి, కృష్ణ గౌడ్, అశోక్ పత్తి సత్యనారాయణ, జయశంకర్ గౌడ్, గాజులగూడెం శ్రీనివాస్ రెడ్డి కె.శ్రీనివాస్ కరుణాకర్ రెడ్డి గణేష్ చందు శ్రీకాంత్ రెడ్డి పాగా వెంకటేష్, రవీందర్ త్రినేత్ర రామకృష్ణ కార్యకర్తలు పాల్గొన్నారు.

### విద్యారంగం వృత్తిపరమైన అభివృద్ధి రంగంలో
## ఎఐ ప్రాధాన్యత పెరుగుతోంది

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 5, ప్రభాత వార్త:** విద్యారంగం, పరిశోధన వృత్తిపరమైన అభివృద్ధిలో కృత్రిమ మేధస్సు ప్రాధాన్యత వేగంగా పెరుగుతోందని ఎఐ విభాగాధిపతి ఎ. మల్లిఖార్జున్ రెడ్డి అన్నారు. పోచారం డివిజన్ వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీలో సోమవారం ఎఐ డే సదస్సు జరిగింది. కృత్రిమ మేధస్సులో తాజా ధోరణులు, పరిశ్రమ సవాళ్లు భవిష్యత్తు అవకాశాలపై విలువైన అవగాహన పంచుకున్నారు. కొత్త ఉత్పత్తులను పరిచయం చేస్తూ, వాస్తవ ప్రపంచంలో ఎఐ వినియోగాలపై చర్చించారు. ఎఐ పరిశ్రమలోని అనువర్తనాలు, భవిష్యత్ అవకాశాలు, కేరీర్ మార్గాలపై వివరించారు. జటాయువు ఎఐ సంస్థల పరిశ్రమ నిపుణులతో ప్రాజెక్ట్ మూల్యాంకన సెషన్ నిర్వహించారు. విద్యార్థులు తమ వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించగా అవి సృజనాత్మకత, సాంకేతిక అమలు, వాస్తవ ప్రపంచ వినియోగం ఆధారంగా మూల్యాంకనంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ డీన్ డాక్టర్ విజయ్‌కుమార్, ఫ్యాక్టలీ కో ఆర్డినేటర్ శ్రవంత్‌కుమార్, ఎఐ ఎనీటైమ్ సంస్థ సీఈవో వ్యవస్థాపకుడు సోనుకుమార్, కొండ్రిక్స్ఎఐ సీఈవో వెంకట తలాటం, ఇండోబాక్స్ ఇంక్ ( జపాన్ ) సీఈవో డైసుకేటాంజి, హస్తగ్లోబల్ ఎండీ అండ్ సీఈవో పృథ్వీ పావులూరి, యూనిట్ సర్కిల్ సీఈవో సనాథన్ సెల్వన్, టీపాట్‌గేమ్స్ సీఈవో సతీశ్‌చంద్ర, జీడీఎజీ హైదరాబాద్ లీడ్ అర్షద్ దేవానీ, జటాయువ్ ఎఐ వ్యవస్థాపకుడు సంతోశ్‌కుమార్‌తో పాటు దాదాపు 400 మందికిపైగా అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


వెంకటాపూర్ అనురాగ్ యూనివర్శిటీలో జరిగిన ఎఐ డే సదస్సులో పాల్గొన్న ఆయా కంపెనీల సీఈవోలు, అధ్యాపకులు.

## ధూప,దీప నైవేద్య అర్చకుల సమస్యలను పరిష్కరించాలి

సంఘం రాష్ట్రష అధ్యక్షులు దౌల్తాబాద్ వాసుదేవ శర్మ

**కొడంగల్,జనవరి 5,ప్రభాతవార్త:** ధూప,దీప,నైవేద్య అర్చకుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని దూప,దీప,నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దౌల్తాబాద్ వాసుదేవ శర్మ కోరారు. సోమవారం హైద్రాబాద్ కాచిగూడ మున్నూర్‌కాపు సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత 2007 సంవత్సరంలో ప్రారంభమైన ధూప,దీప,నైవేద్య పథకం ద్వారా అనేక మంది గ్రామీణ ప్రాంత,పట్టణ ప్రాంత దేవాలయాల్లో అర్చకత్వాన్ని నిర్వహిస్తు జీవనం కొనసాగిస్తున్నారన్నారు. నేటికి అర్చకులకు ఉద్యోగ భద్రత లేకపోవడం అర్చక కుటుంబాలు ఆందోళనకు గురవుతున్నాయన్నారు. దేవాదాయశాఖ అధ్వర్యంలో సుమారు 6758 మంది అర్చకులు ఈ పథకం కింద విధులు నిర్వహిస్తున్నారన్నారు. ధూప,దీప,నైవేద్య అర్చ కులకు ప్రస్తుతం గౌరవ వేతనం రూ.6వేలు, దైప,దీప,నైవేద్యమునకు రూ.4వేలు మొత్తం రూ.10వేలు అందిస్తున్నా ఓ పక్క దేవాలయాల నిర్వహణ వ్యయం పెరుగడం,అదే స్థాయిలో అర్చకుడి ఆదాయం పెరుగకపోవడం గమనించదగ్గ విషయమన్నారు. ప్రభుత్వం గమనించి అర్చక కుటుంబానికి అవసరమైన కనీస వేతనం రూ.25వేలు,దూప,దీప,నైవేద్యంకు రూ.10వేలు కేటాయించి అర్చకులను ఆదుకోవాలన్నారు. అలాగే ప్రతినెల 5వ తేదిలోపు వేతనాలు చెల్లిస్తూ హెల్త్‌కార్డులు,ఈహెచ్ఎస్,గుర్తింపుకార్డులు అందించాలన్నారు. అర్చకులకు ప్రభుత్వ పథకాలు వర్తింపజేస్తూ అర్చక సంక్షేమ పథకాలు,అర్చకులకు పునశ్చరణ తరగతులు నిర్వహించాలని కోరారు. హైద్రాబాద్ బర్కత్‌పురలోని అర్చక భవన్ మరమ్మత్తులు చేసి డిడిఎన్ఎస్ అర్చకులకు కేటాయించాలన్నారు. ప్రముఖ దేవాలయాల్లో డిడిఎన్ అర్చక కుటుంబాలకు ఉచిత శ్రీఘ్ర దర్శనం కల్పించేలా దేవాదాయ శాఖ మంత్రి,ఉన్నతాధికారులు చొరవ తీసుకొని డిడిఎన్ అర్చకుల న్యాయపరమైన సమస్యలపై పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిడిఎన్ఎస్ రాష్ట్ర సంఘం నాయకులు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు లోకూర్తి జయతీర్థాచారీ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవ శర్మ

## శాస్త్రీయత లేని విభజనతో ప్రజలకు ఇబ్బందులు

రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి

**ఇబ్రహీంపట్నం, జనవరి 5, ప్రభాత వార్త :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని ఆదిభట్ల, తుర్కయాంజాల్, పెద్దఅంబర్పేట్ మున్సిపాలిటీలను జీహెచ్‌ఎంసిలో విలీనం చేస్తూ శాస్త్రీయత లేకుండా వార్డుల విభజన చేశారని బిఆర్ఎస్ సీనియర్ నేత, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి ఆరోపించారు. సోమవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆదిభట్ల మున్సిపాలిటీని రెండు వార్డులుగా విభజించగ కొంగరకలాన్ వార్డులో 23 వేల మంది ఓటర్లు ఉండగా, ఆదిభట్ల వార్డులో కేవలం 4 వేల మంది మాత్రమే ఉన్నారని తెలిపారు. తుర్కయాంజాల్‌లో తొర్రూరు వార్డులో 65 వేల మంది, తుర్కయాంజాల్ వార్డులో 24 వేల మంది మాత్రమే ఉన్నారని చెప్పారు. పెద్ద అంబర్పేట్‌లో.. పెద్దఅంబర్పేట్ వార్డులో 45 వేల మంది, కుంట్లూరు వార్డులో 15 వేల మంది మాత్రమే ఉండేలా విభజన చేయడాన్ని తప్పుబట్టారు. ఇబ్రహీంపట్నం నియోజక వర్గాన్ని మూడు పోలీస్ కమిషనరేట్ల పరిధిలోకి తీసుకెళ్లడం పరిపాలనా గందరగోళానికి దారి తీస్తుందని మండిపడ్డారు. యాచారం మండలంలో 2500 ఎకరాల పట్టా భూములను టీజీఐఐసీ పేరుతో ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా రంగారెడ్డి జిల్లాని తమ స్వార్థాల కోసం రెండుగా చీల్చడానికి కుట్ర పన్నారని ఆరోపించారు. ఈ అంశాలపై స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ ఎంపిపి కృపేష్, పార్టీ మండల అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు, నాయకులు మడుపు వేణుగోపాల్, జరుపుకొని రాజు పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి




బోరు డ్రిల్లింగ్ చేయిస్తున్న దృశ్యం

## మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తా

మల్కాపూర్ వార్డులో సొంత నిధులతో బోరు వేయించిన మాజీ జెడ్పిటిసి

**చేవెళ్ల, జనవరి 5, ప్రభాతవార్త :** చేవెళ్ల మున్సిపల్‌పరిధిని అభివృద్ధి చేసేందుకు సొంత డబ్బులు ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నానని మాజీ జడ్పిటిసి సభ్యులు మర్పల్లి మాలతికృష్ణారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని మల్కాపూర్ వార్డులో నీటి సమస్యను తీర్చేందుకు మాజీ జడ్పిటిసి సభ్యులు మర్పల్లి మాలతికృష్ణారెడ్డి సొంత డబ్బులతో బోరు వేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మున్సిపల్ పరిధిలో ఏ సమస్య ఉన్నా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నూతనంగా వేయించిన బోరుకు మోటార్ ఇప్పిస్తానని మల్కాపూర్ మాజీ ఎంపిటిసి బక్కరెడ్డి రవీందర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు బ్యాగరి వెంకటేష్, కార్యక్రమంలో నాయకులు నరేందర్ గౌడ్, పొట్ట దయాకర్, సిద్ది బాలు, సిద్ది రాజు చిగురి ప్రవీణ్ నాని, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


అయ్యప్ప పూజలో పాల్గొన్న భక్తులు

## ఘనంగా మహా పడిపూజ

**చేవెళ్ల, జనవరి 5, ప్రభాతవార్త :** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఊరేళ్ల వార్డులో జరిగిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని సోమవారం కన్నుల పండుగ గాని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి హాజరై సన్నిధానం అభివృద్ధకి రూ. 51వేలు విరాళం అందజేశారు. కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షులు అత్తిలి అనంతరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, నాయకులు ఊరెళ్ళ వార్డు ప్రజలు, స్వాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు బ్యాగరి వెంకటేష్, కార్యక్రమంలో నాయకులు నరేందర్ గౌడ్, పొట్ట దయాకర్, సిద్ది బాలు, సిద్ది రాజు చిగురి ప్రవీణ్ నాని, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మండల విధ్యాధికారి,ఉపాధ్యాయులు

## ఉపాధ్యాయుల హక్కుల కోసం
## పిఆర్‌టియుటిఎస్ పోరాటం ప్రశంసనీయం

**కొత్తూరు, జనవరి 5, ప్రభాతవార్త:** కొత్తూరు మండల కేంద్రంలో సోమవారం మండల విద్యాధికారి కార్యాలయంలో ఘనంగా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎస్. వెంకట్రాంరెడ్డి పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పిఆర్‌టియుటిఎస్ సంఘం ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని, ఉపాధ్యాయుల సంక్షేమానికి సంఘం చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియుటిఎస్ రంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు రాఘవేందర్, పెంజర్ల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రఘుపతి రెడ్డి, శిళిగిగే కొత్తూరు మండల శాఖ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు మధుసూదన్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ రాష్ట్ర అసోసియేట్ సభ్యులు, పిఆర్‌టియు సీనియర్ కార్యకర్తలు పాశం సత్యనారాయణ, అనిత, సరోజ, సంధ్యారాణి, ఆర్నాల్డ్, సునీత, చంద్రయ్య, నివిత, సంగీత, హేమలత, ఎమ్మార్సీ సిబ్బంది ఈశ్వర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కనకమామిడి దేవస్థానంలో చోరీ

కేసు నమోదు,దర్యాప్తుచేస్తున్న పోలీసులు

**మొయినాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :** దేవస్థానంలోని దొంగతనం చేసిన సంఘటన మొయినాబాద్ పోలీస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తేది 05.01.2026 నాడు కొండ లక్ష్మి కాంత్ రెడ్డి కనకమామిడి నివాసి ఫిర్యాదు మేరకు తేది 04.01.2026 నాడు రాత్రి సమయంలో గుర్తు తెలియిన దొంగలు కనకమామిడి శ్రీ వెంకటేశ్వరస్వామి టెంపుల్‌లో శ్రీదేవి, భూదేవి, బంగారు ఆభరణాలతో పాటు రెండు హుండీలలో దొరికిన నగదును దొంగలించారు. దొంగలించబడిన నగదు సుమారు, 115000గా ఉండవచ్చని ఫిర్యాదు దారుడు తెలిపారు. ఇట్టి విషయం పైన మొయినాబాద్ ఇన్స్పెక్టర్ పవన్‌కుమార్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. దొంగలను పట్టుకోవడానికి ముమ్మరంగా ప్రయత్నిస్తున్నామన్నారు.

### ఆంజనేయస్వామి గుడి నిర్మాణం కోసం
## రూ.45 వేలు ఆర్థిక సహాయం

**తలకొండపల్లి, జనవరి5,ప్రభాత వార్త:** తలకొండపల్లి మండలం గడ్డమిది తండా గ్రామ పంచాయితీ పరిధిలో వున్నా అర్లకుంట తండా లో ఆంజనేయ స్వామి నిర్మిస్తున్న గుడి కి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్‌న ట్రస్ట్ ద్వారా కుమారులు తో 45000 వేల చెక్కును ఆర్లకుంట మాజీ సర్పంచ్ ఈశ్వర్ నాయక్ కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో భీమ్లాల్ దశరథ నాయక్ శ్రీరామ్ కిషోర్ నాయక్ రాజు నాయక్ పాల్గొన్నారు.



గుడి నిర్మాణానికి చెక్కు అందజేస్తున్న ఉప్పల తనయులు

## ప్రారంభమైన మండల శివ దీక్షలు..

**దుద్యాల్, జనవరి 5, ప్రభాతవార్త :** శివ స్వాముల మండల దీక్షలు సోమవారం స్వీకరించారు. దుద్యాల్, హస్నాబాద్, కుదరుమల్ల, లగచర్ల, ఈర్లపల్లి, చిలుముల్ మైల్వార్, గౌరారంతో తదతర తండాలలో కూడ భక్తులు శివ దీక్షలు స్వీకరించారు. మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో పురోహితుడు ప్రేమ్ శంకర్ ఆధ్వర్యంలో ఏకంగా 25 మంది శివ దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా స్వాములు స్వామివారికి పంచామృతాభిషేకం నిర్వహించి శివాష్టకం, శర ంగోశల ం, అష్టోతర శత నామాలు పఠిస్తూ పూజలు నిర్వహించారు.

శివ దీక్షలు స్వీకరించిన మాలాధారులు



